

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

3లో

PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

అంధుల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 02 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- మంగళవారం 31 డిసెంబర్ 2024



- భారతరత్న ఇవ్వాలంటూ ప్రత్యేక తీర్మానం
- ఆర్థిక రూపశిల్పి అని కొనియాడిన సిఎం రేవంత్
- మన్మోహన్ దేశ గతిని మార్చిన నేత అని మంత్రుల కితాబు

# మన్మోహన్‌కు శాసనసభ ఘన నివాళి

**హైదరాబాద్,డిసెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి అర్పించింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన సేవలను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూప శిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో తెలంగాణశాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని వివరాలు 2లో

## రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

- పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా
- కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్

**కరీంనగర్,డిసెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పరోక్షంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు గొప్పో పవన్ కల్యాణ్‌కే తెలియాలని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారా అని ప్రశ్నించారు. పుష్ప -2 మూవీ కలెక్షన్లలో రేవంత్‌కు 14 శాతం వాటా ముట్టిందేమోననే అనుమానం తనకు ఉందని సంచలన ఆరోపణలు చేశారు.



సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్

వివరాలు 2లో



## మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

- రాజకీయాలకు అతీతంగా ఆర్థిక బాధ్యతలు అప్పగించిన పివి
- మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలన్న తీర్మానానికి ఆమోదం
- పివికి కూడా ఢిల్లీలో గుర్తింపు దక్కాలని కోరిన కెటిఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హాయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'దివంగత మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరపున పూర్తిగా మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నామని అన్నారు. మన్మోహన్ సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు అనేది నిర్వివాదాంశం. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా వివరాలు 2లో

## మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్

- ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులకు వినతి



**హైదరాబాద్,డిసెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని మైక్రోసాఫ్ట్ సిఇవో సత్యనాదెళ్లను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సత్య నాదెళ్లను ఆయన నివాసంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి కలిశారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ ప్రతిపాదనలు.. ఏఐ సిటీలో ఆర్‌అండ్‌డీ ఏర్పాటుకు సహకారంపై చర్చించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చర్చిస్తూ.. క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కీలక పాత్ర పోషించాలని సీఎం కోరారు. ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్ ఇవ్వాలని వివరాలు 2లో



2లో

## ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి

- యువతకు ఆర్టీసీ ఎండి సజ్జనార్ హెచ్చరిక

## తెలంగాలో పది మంది ఐపిఎస్‌ల బదిలీ

**హైదరాబాద్,డిసెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో 10 మంది ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీసర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ఏఎస్పీగా కాజల్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని భువనగిరి ఏఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, ఆసిఫాబాద్ ఏఎస్పీగా చిత్తరంజన్, కామారెడ్డి ఏఎస్పీగా బొక్కా చైతన్య, జనగామ ఏఎస్పీగా పందిరే చైతన్య రెడ్డి, భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా నగ్రాలే శుభం ప్రకాశ్, నిర్మల్ ఏఎస్పీగా రాజేశ్ మీనా, దేవరకొండ ఏఎస్పీగా పీ మౌనిక బదిలీ అయ్యారు.




## నుమాయిష్‌కు ఏర్పాట్లు పూర్తి

2లో

- 3న ప్రారంభించనున్న సిఎం రేవంత్

## ప్రజలను ఆకట్టుకునేందుకు కేజ్రీవాల్ విశ్వ ప్రయత్నాలు

2లో

## విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా సర్వ శిక్షా ఉద్యోగులు సమ్మె విరమించి విధుల్లో చేరండి

25 రోజులుగా కేజీబీవి స్కూల్‌లలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సమ్మె విరమిస్తే మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతాం

- సర్వ శిక్షా ఉద్యోగుల సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,సీతక్క



**హైదరాబాద్,డిసెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):**గత 25 రోజులుగా సమ్మె చేస్తున్న దాదాపు 19,500 మంది సర్వ శిక్షా ఉద్యోగులు కేజీబీవి ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్ శ్రేయస్సు దృష్ట్యా తక్షణమే సమ్మె విరమించాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క కోరారు. సమ్మె చేయడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని కేజీబీవీ పాఠశాలల్లో బడగు బలహీన వర్గాల పిల్లలు చదువుతున్నారని సమ్మె చేస్తూ వారిని అక్కడ చదువుతున్న విద్యార్థులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయవద్దని సర్వ శిక్షా ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.తాము సుదీర్ఘ కాలంగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేస్తున్నామని తమని రెగ్యులరైజ్ చేయడం లేదా ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కూల్ వివరాలు 2లో

## న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

- సైబరాబాద్ పరిధిలో ఫ్లై ఓవర్ల మూసివేత
- డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు యధాతథం
- అర్ధరాత్రి వరకు మెట్రో రైల్ సర్వీసులు



**హైదరాబాద్,డిసెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆంగ్ల నూతన సంవత్సరాది మరికొన్ని గంటల్లో రానుంది. ఈ క్రమంలో ప్రపంచమంతా వేడుకలకు సిద్ధం అవుతుంది. న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. డిసెంబరు 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఐటీ కారిడార్‌లో ఫ్లై వర్లను మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఓఆర్‌ఆర్‌పై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తామన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతారని చెప్పారు. మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యాజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని పోలీసులు సూచించారు. న్యూఇయర్ వేడుకల దృష్ట్యా డిసెంబరు 31న రాత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో

వివరాలు 2లో

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

● వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి ఆవాంనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రకటన విడుదల చేసారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు ఆర్థరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని. అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని, ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్లవారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని, ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని. అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటితో పాటు, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని, పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కల్సి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించు కోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# సైన్స్ స్కూల్ విద్యార్థులకు మాక్ పోలింగ్‌పై అవగాహన.!



**హనుమకొండ, డిసెంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ రాంనగర్ లోని షైన్ పాఠశాలలో సోమవారం రోజున మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్కూల్ ప్రిన్సిపల్ ప్రగతి రెడ్డి పర్యవేక్షణలో మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు పోలింగ్ కొనసాగించారు. మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదివే విద్యార్థులు మాక్ ఎన్నికల ఓటింగ్ లో పాల్గొని ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఎమ్మెల్యే పదవికి 4 పార్టీల నుండి 12మంది బాలురు,12 మంది బాలికలు అభ్యర్థులగా నామినేషన్ వేయగా, పోటీలో నిలిచిన 24 మందికి గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించారు. పాఠశాల లో ఉన్న సుమారు 650 విద్యార్థులంతా ఓటు వేశారు. ఈ సందర్భంగా షైన్ విద్యాసంస్థల అధినేత కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎన్నికల విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్‌ను నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు ఎలా అమర్చుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించి ఓటు అనే ఆయుధాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వినూత్న ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ విద్యా సంస్థల అధినేత కుమార్ యాదవ్, రాంనగర్ షైన్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రగతి రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

● ప్రత్యేక బృందాలతో నిఘ ● చట్టాలను అతిక్రమిస్తే చర్య

● వెల్గటూర్ రక్షక బఠాధికారి ఆర్.ఉమాసాగర్



**వెల్గటూర్, డిసెంబర్ 30 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల ఎస్.పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఈ నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక బృందాలతో వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లో పెట్రోలింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 న నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికే సమయంలో యువత నిర్దేశించిన సమయపాలన పాటించాలని మద్యం మత్తులో వాహనాలు నడిపిన, త్రిబుల్ రైడింగ్ చేసిన, టపాసులు పేల్చడం,డీ.జె పెట్టడం లాంటి కార్యక్రమాలు చేస్తే చట్ట రిత్యా చర్య తీసుకోవడం జరుగుతుందని. మైనర్లు బండి డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఈ సందర్భంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.వైన్ షాపులు కూడా ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మూసివేయాలి. చదువుకునే విద్యార్థులు నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలను అతిక్రమించి ప్రవర్తిస్తే కేసులు పాలు కావడమే కాకుండా వారి భవిష్యత్తు ఇబ్బంది అవుతుంది. వెల్గటూర్,మరియు ఎండపల్లి గ్రామస్తులందరికీ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలను ఆయన తెలియజేశారు.

# అంధుల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ గారి క్యాంపు కార్యాలయంలో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల విద్యార్థులు రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు. అంధుల కోసం ప్రత్యేకంగా బ్రెయిలి లిపిలో క్యాలెండర్ రూపొందించిన అంధ విద్యార్థులను ఎంపీ అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... అంధ విద్యార్థులు సాధారణ విద్యార్థులకు ఏ మాత్రం తీసిపోకుండా అన్ని రంగాల్లో వారి ప్రతిభను కనపరుస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను పోత్సహించారు. అనంతరం లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదినోత్సవం సందర్భంగా జనవరి 4వతేదీన లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల స్థాపకుడు దివంగత నలివేల కుమారస్వామి గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని పాఠశాల నిర్వహకులు, విద్యార్థులు ఎంపీ డా.కడియం కావ్య ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ నలివెల కళ్యాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లపై అవగాహన

● నర్సంపేట సిఐ రమణ మూర్తి , నర్సంపేట రూరల్ ఎస్సై అరుణ్ కుమార్




**నర్సంపేట, డిసెంబర్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట మండలంలోని లక్నేపల్లి గ్రామం వద్ద గల బిట్స్ కాలేజీ నందు మాదకద్రవ్యాల నియంత్రణ మరియు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, విద్యార్థులు తమ కాలేజీ పరిసరాలలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేయాలని, విద్యార్థులు సైబర్ మోసాలకు గురి అయిన వెంటనే 1930 కి కాల్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని సూచించడం జరిగింది, ఈ కార్యక్రమానికి నర్సంపేట సీఐ డి.రమణ మూర్తి,ఎస్ఐ జి.అరుణ్ లు మరియు సిబ్బంది హాజరుకావడం జరిగినది. డిసెంబర్ 31 రోజున న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నర్సంపేట పట్టణంలో వాహన తనిఖీలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించడం జరుగుతుందని నర్సంపేట ప్రజలు తమ తమ కుటుంబ సభ్యులతో ఇంటి వద్ద న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని,డిజె లు నిర్వహించరాదు, నిర్వహించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతాయని నర్సంపేట పోలీస్ వారి ఒక ప్రకటనలో తెలియజేసారు.

# అసభ్యకర వ్యాఖ్యలు చేసిన అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి

● రాజ్యాంగాన్ని మార్చి మను వాదాన్ని దేశంలోకి తీసుకువచ్చే కుట్ర

● వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో



**గార్ల, డిసెంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని వామపక్ష పార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్,జడ సత్యనారాయణ, అలవాల సత్యవతి లు డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ వామపక్ష పార్టీలు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక నెహ్రూ సెంటర్ లో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.ఆర్ అంబేద్కర్ ను ప్రపంచ దేశాలు అత్యంత మేధావి గా గుర్తించి అయా దేశాల ప్రధాన కార్యాలయాలలో అంబేద్కర్ విగ్రహాలు పెడుతూ గౌరవం ఇస్తుంటే దేశానికి చెందిన అమిత్ షా అసభ్య వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని మండి పడ్డారు. భారత రాజ్యాంగాన్ని మార్చి మను వాదాన్ని మరింత దేశంలోకి తీసుకువచ్చే కుట్రలో భాగంగా బిజెపి నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా ను మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, యం.మాన్య, పి.నరసింహారావు, వెంకటరెడ్డి,ఎస్. నాగరాజు, ఐ.శ్రీను, పూర్ణ, శంకర్, మనోహర్,సునీల్, కోటయ్యలు ఉన్నారు.

# బరియల్ గ్రౌండ్ స్థలాన్ని కేటాయించండి: పాస్టర్ల డిమాండ్

**బయ్యారం, డిసెంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలానికి చెందిన క్రిస్టియన్ పాస్టర్లు సోమవారం మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కి బరియల్ గ్రౌండ్ స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సుమారుగా 3000 మంది క్రిస్టియన్స్ ఉన్నారని, వారు చనిపోయిన తర్వాత దాహన సంస్కరణ కొరకు చాలా ఇబ్బందులు పడుతున్నామని కాబట్టి బరియల్ గ్రౌండ్ కేటాయించాలని కోరడం జరిగింది.మధుకర్ రాజు,పాస్టర్ పాండు, పాస్టర్ నోమేశ్వర్,పాస్టర్ రవిబాబు,పాస్టర్ యోహాను, బయ్యారం మండలం పాస్టర్స్ ఫెలోషిప్ తదితరులు ఉన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల పరిశీలన

● సొసైటీ చైర్మన్ రామస్వామి నాయక్



**ఖానాపురం, డిసెంబర్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ యందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను పరిశీలించిన ఒడిసిఎంస్ చైర్మన్ రామస్వామి నాయక్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ముగింపు దశకు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో ఆంజనేయులు వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ సొసైటీ డైరెక్టర్లు వేములపల్లి సునీత ,మేకల కుమారస్వామి, అన్నమనేని రవీందర్ రావు సిబ్బంది పాల్గొన్నారు

# వీడియో జర్నలిస్టు నూతన అధ్యక్షుడిగా కే రామచందర్



**హనుమకొండ, డిసెంబర్ 30(పిసి డబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లా వీడియో జర్నలిస్టుల అధ్యక్షుడిగా కె.రాంచందర్, ప్రధాన కార్యదర్శిగా సుంచు రామరాజు, కోశాధికారిగా చోటాల సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు కే. రాంచందర్ మాట్లాడుతూ... ఉమ్మడి వరంగల్ జిల్లా వీడియో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు, తన నియామకానికి సహకరించిన టియుడబ్ల్యూజే H-143 రాష్ట్ర అధ్యక్షులు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఆర్ లెనిన్ లకు, రాష్ట్ర జిల్లా బాధ్యులు సహచర వీడియో జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడే సూరారంలో పౌరహక్కుల దినోత్సవ సమావేశం

- తహసిల్దార్ కడార్ల రవికాంత్




**ఎండపల్లి, డిసెంబర్ 30 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** వెల్గటూర్ జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం సూరారం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం షెడ్యూల్ కులాల వాడలో పౌర హక్కుల దినోత్సవ సమావేశం నిర్వహించబడుతుందని ఎండపల్లి తహశీల్దార్ కడార్ల రవికాంత్ ఒక ప్రకటనలో సోమవారం విడుదల చేశారు .జగిత్యాల జిల్లా కలెక్టర్ అధికారిక ఆదేశాల మేరకు షెడ్యూల్ కులములు, తెగల వారిపై అంటరానితనం నిర్మూలనకై మండల స్థాయి అధికారులు అందరు ప్రతి మాసము చివరి రోజున నిర్దేశించిన గ్రామమును సందర్శించాల్సి ఉంటుంది అని పౌర హక్కుల గురించి గ్రామస్తులకు అవగాహన కలిగిస్తామని ఆయన అన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు నల్గొండ తరలిన పార్టీ శ్రేణులు

**కురవి, డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల్లోకి అడిగీడుతున్న సందర్భంగా నల్లగొండ పట్టణంలో శతాబ్ది ఉత్సవాలను పార్టీ జాతీయ కార్యదర్శి రాజా ప్రారంభించి బహిరంగ సభలో పాల్గొంటారు ఈ ప్రారంభం వేడుకలకు డోర్నకల్ నియోజకవర్గం నుండి పార్టీ శ్రేణులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి నాయకత్వంలో భారీగా తరలి వెల్లారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు కురవి మండల కార్యదర్శి కరణం రాజన్న డోర్నకల్ మండల కార్యదర్శి తురక రమేష్ బుర్ర సమ్మయ్య, రమేష్,కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య,బస్వ కొమరయ్య, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మధురానగర్ నుండి శబరిమలై యాత్ర బయల్దేరిన అయ్యప్ప స్వాములు



**గంగాధర, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రసాద్ గురుస్వామి ఆ ధ్వర్యంలో శ్రీనివాస్ గురుస్వామి తో ఇరుముడి కట్టుకొని ఆనంద్ గిరి సుందర ధర్మశాస్త్ర ఆలయం దర్శనము చేసుకొని ఇక్కడ బిక్ష చేసి శబరి యాత్ర ప్రారంభం చేసినారు. ఇట్టి కార్య క్రమానికి భక్తులుఅధికసంఖ్యలోపాల్గొనివిజయవంతం చేసినారు.

# న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## - సీరోల్ ఎస్సై సిహెచ్. నగేష్

**సీరోల్, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం సీరోల్ ఎస్ఐ సి హెచ్ నగేష్ మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్ 31 రోజున సీరోల్ చుట్టూ ప్రక్క గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని అదేవిధంగా డిజేలకు పర్మిషన్లు ఉండవని మద్యం సేవించి వాహనం నడిపిన అల్లర్లకు పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీరోల్ పోలీస్ తెలిపారు.

# ఎలబోతారం ప్రభుత్వ ఉపాధ్యాయినికి మాసం సీమకి డాక్టరేట్ అవార్డు పురస్కారం...





**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న మాసం సీమ ఉపాధ్యాయ వృత్తిలో 20 సంవత్సరాలు చేసిన సేవకు గుర్తింపుగా మరియు తెలుగు భాషలో, సాహిత్య రంగంలో చేస్తున్న కృషికి చేయూతగా డేస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారి ద్వారా డాక్టరేట్ పురస్కారం పొందడం జరిగిందని ఎలబోతారం ప్రధానోపాధ్యాయులు జె. విద్యాసాగర్,ఉపాధ్యాయినీలు ఎస్.వైష్ణవి, వై.రమాదేవి , ఎ.రమాదేవి, కె. రమ మరియు బంధువులు, కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.ద

# పార్క్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్..

**కరీంనగర్, డిసెంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 16వ డివిజన్ లో చేపట్టిన పార్క్ పెండింగ్ పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెలలోపు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, అధికారులు, స్థానిక నాయకులు ఉన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన నడిపెల్లి వెంకటేశ్వర్ రావు...



**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ముఖ్య అతిథి 320G డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు స్థానిక కొండ సత్యలక్ష్మి గార్డెన్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సింహారాజు కోదండరాములు, రీజియన్ చైర్ పర్సన్స్ లయన్ గాలిపెల్లి వెంకట్, లయన్ కొండ రాంబాబు, 320G పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సూరంపల్లి రాధాకృష్ణ,డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ లయన్ నడిపెల్లి ప్రసాద రావు,గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు లయన్ మానువాడ శంకర్, కార్యదర్శి లయన్ ననువాల గిరిధర్ రావు, థర్డ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ మమత వేణు, సభ్యులు లయన్ గోనె చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య...



**జమ్మికుంట, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** తేదీ 29.12.2024 రాత్రి ఒక గుర్తు తెలియని పురుషుడు వయస్సు సుమారు 30-35 సంవత్సరాలు జమ్మికుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద రైలు పట్టాలపై ఎగువ EMU గూడ్స్ ట్రైన్ క్రింద పడి ఆత్మహత్య చేసుకొని చనిపోయినాడు మృతుని కుడి చేయి తెగి వేరు అయినది కానీ చేయి నేరస్థలములో కనబడలేదు బహుశా ట్రైన్ భాగాలకు ఇరుక్కొని పోయి ఉండవచ్చును లేదా ఎక్కడైనా పడి ఉండవచ్చును. మృతుడు నలుపు జీన్స్ ప్యాంటు తెలుపు నలుపు గీతల డిజైన్ గల ఫుల్ షర్ట్ ధరించి ఉన్నాడు. మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవు. శవాన్ని ప్రభుత్వ హాస్పిటల్ జమ్మికుంట మార్చురీ గదిలో భద్ర పరిచనైనది. ఇట్టి కేసును జి. తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం పరిశోదనా చేస్తున్నారు. ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నెంబర్ 9949304574, 8712658604 కి సమాచారం ఇవ్వగలరని మనవి.

# కురవి సంతలో గోవుల గోస ఎవరికి పట్టదా!



**కురవి, డిసెంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం :కురవి మండల కేంద్రంలో సోమవారం రోజున నడిచే సంతలో గోవుల గోస ఎవరికి పట్టదా.? కురవి వీరభద్రుడా. మహాప్రభు మమ్మల్ని ఆదుకోండి.మీ వాహనమైన మాకు ఇన్ని ఇబ్బందుల గోమాతల ఆవేదన. సంతలోని ఇష్ట రాజ్యాంగ గోవులను బడావ్యాపారులు చిత్ర హింసలు పెట్టి వాహనాల్లోకి తరలించడం జరుగుతుంది.వీరభద్ర స్వామి వాహరమైన నందీశ్వరుని గోమాత కట్టెలతో కొట్టి కాళ్లు విరగ్గొట్టి వాహనాల్లో తీసుకెళ్లడం అందరిని కంటతడి పెట్టిస్తుంది.అయ్యో ఇదేమిటి అని అడిగే నాధుడు లేక వ్యాపారులు ఇష్టారాజ్యంగా వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు సాగించడం కోసం గోమాతలను ఇబ్బందుల పాలు చేయడం జరుగుతుందని ప్రజలు అనుకుంటున్నారు.ఎద్దే ఏడ్చిన వ్యవసాయం రైతుఏడ్చిన రాజ్యం బాగుపడలేదని చరిత్రలో లికితమై ఉంది.

# మృతుల కుటుంబాలకు పరామర్శ







**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లాలోని కొత్తూరు గ్రామ బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తక్కల పెల్లి రామరావు,కాశిందేవిపేట గ్రామంలో ఉప్పుల సాంబశివరావు,రఘుపతి గారి తండ్రి ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబాలను సోమవారం జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణరావు, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఎల్లవేళలా కార్యకర్తలను కాపాడుకుంటామని మరియు కార్యకర్తలు అధైర్య పడకుండా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వినయ్ కుమార్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, సీనియర్ నాయకులు వేల్పూరి సత్యనారాయణ రావు, కాసిందేవిపేట మాజీ ఎంపీటీసీ స్వామి రావు, గడ్డం మీద భాస్కర్, బైకానీ ఓదెలు, ముడతనపల్లి మోహన్, శానికొమ్ము ఆదిరెడ్డి,నెరల్ల శంకర్, కవ్వంపెల్లి బాబు, భూక్యా అమర్ సింగ్,రాజా హెస్సెన్లి యకత్ అలి,అంకుస్, రవీందర్,భక్కిరెడ్డి,స్వామి రావు,శ్యామల్ నాయక్,రంజిత్,అప్పాజీ ఐలయ్య, సలేంద్రరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపిన గన్నేరువరం బ్రిడ్జి జేఏసీ

## ● మానేరు బ్రిడ్జి అంశంపై హర్షం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మానేరు పై బ్రిడ్జి హామీలను కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ త్వరలో నెరవేరుస్తున్నారని బ్రిడ్జిఏసి చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. గన్నేరువరం నుండి కరీంనగర్ కు బ్రిడ్జి నిర్మాణం కొరకు కేంద్ర మంత్రి నితిన్ గట్కరిని బండి సంజయ్ కోరడంపై హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కరీంనగర్ పట్టణంలో జేఏసీ ఆధ్వర్యంలో బండి సంజయ్ కుమార్ ను కలిసి బ్రిడ్జి నిర్మాణం పై చర్చించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణంతో గన్నేరువరం, ఇల్లంతకుంట, బెజ్జంకి మూడు మండలాల ప్రాంత ప్రజలు పడుతున్న బాధలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి త్వరగా తిను నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయాలన్నారు. బ్రిడ్జి లేని కారణంగా ఇక్కడి ప్రాంత ప్రజలు విద్యా వైద్యానికి దూరమవుతున్నారని అన్నారు. త్వరగా బ్రిడ్జి కోసం నిధులు మంజూరేయాల కృషిచేసి మూడు మండలాల ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పురంశెట్టి బాలయ్య,మాజీ సర్పంచ్ గువ్వ వీరయ్య, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ , మాజీ సర్పంచ్ జక్కన్న పెల్లి సత్తయ్య, వరాల పరుశురాములు, యాదవ సంఘం ఉపాధ్యక్షులు మర్రి వెంకటమల్లు, పురం శెట్టి రమేష్ ,తోట శ్రీనువాస్ ,వరాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారం రాత్రి ఫ్లైఓవర్లు బంద్

## ● మైనర్లను అనుమతిస్తే కేసులే: తెలంగాణ పోలీస్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 30,(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ లో నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో అన్ని ప్రాంతాలలో ముక్యంగా హైదరాబాద్ లో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్లున్నారు. ఈ క్రమంలో నగరంలోని అన్ని ఫ్లై ఓవర్లను మూసి వేయాలని పోలీసులు నిర్ణయించారు.డిసెంబర్ 31న రాత్రి 10 గంటల తర్వాత బైకులు, వాణిజ్య వాహనాలకు ఫ్లై ఓవర్లకు అనుమతి ఉండదని పోలీసులు తెలిపారు. గత ఏడాది అనుభవాల దృష్ట్యా అతివేగంతో దూసుకెళ్లే ప్రమాదం పొంచి ఉందని ఈ నిర్ణయం తీసుకున్నారు. నూతన సంవత్సర వేడుకలపై తెలంగాణ పోలీస్ శాఖ ప్రత్యేకంగా నిఘా వేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రగ్స్ రహిత తెలంగాణ, డ్రగ్స్ రహిత హైదరాబాద్ లక్ష్యాలను నిర్దేశించిన నేపథ్యంలో పోలీస్ శాఖలోని అన్ని విభాగాలు ఈ వేడుకలపై దృష్టి పెట్టాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు నగర శివారుల్లో జరిగే పార్టీలపై ప్రత్యేకంగా నిఘా పెట్టనున్నట్టు తెలుస్తోంది. అలాగే పలు జిల్లాల్లోని ముఖ్య నగరాల్లో, ఫామ్ హౌస్‌లు, బార్లు, రెస్టారెంట్లు, పబ్‌లు, హోటళ్లపై పోలీస్ శాఖ ఓకన్నేసి ఉంచింది. ఈ నూతన సంవత్సర వేడుకలపై సివిల్ పోలీస్‌తో పాటు నార్కోటిక్, ఎక్సైజ్, ఎస్ఓటి పోలీస్ విభాగాలు కూడా అలర్ట్ అయ్యాయి. వేడుకల్లో భాగంగా ఆకస్మిక తనిఖీలకు ప్లాన్ చేసుకున్నట్టు సమాచారం. ఇందులో భాగంగానే ఇప్పటికే హైదరాబాద్, మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బార్ అండ్ రెస్టారెంట్స్, పబ్స్,హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు ప్రారంభించారు, అలాగే బార్లు, పబ్‌ల లైసెన్స్ తనిఖీచేస్తున్నారు.నూతన సంవత్సర వేడుకల్లో మైనర్లను బార్లు, పబ్‌లకు అనుమతిస్తే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. డీజేలతో హంగామా చేయవద్దని, నిషేధానికి సహకరించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా సౌండ్ పొలుష్యన్‌కు కారణంగా కాకుండా చూసుకోవాలని పబ్ యజమానులకు ఆదేశాలిచ్చారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదికను విడుదల చేసిన సిపి శ్రీనివాస్





**రామగుండం, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** డిసెంబర్ 31న వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని రామగుండం సిపి శ్రీనివాస్ సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిరంతరం నిఘా తో పాటు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఈరోజు పోలీసు వార్షిక నివేదికను సిపి విడుదల చేసి మీడియాతో మాట్లాడారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ సంవత్సరం క్రైమ్ రేట్ తగ్గిందని ప్రజలు అప్రమత్తంగా ఉండి నేరాల నియంత్రణకు సహకరించారని సిపి సంతోషం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఆపరేషన్ డ్రోన్ పెట్రోలింగ్ తో పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ తో బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు పకడ్బందీ చర్యలు చేపడతామని చెప్పారు. పోలీస్ వ్యవస్థ లోని అన్ని విభాగాలను సమన్వయ పరుస్తూ సమాజంలో నేరాల నియంత్రణకు నిరంతరం కృషి చేస్తామన్నారు. డిసెంబర్ 31న న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని లేని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# వర్కింగ్ జర్నలిస్ట్‌ల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం

- యూనియన్ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు..
- టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు యం.డి షఫీ




**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 30 (పిసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నుండి జర్నలిస్ట్ లకు వచ్చే సంక్షేమ ఫలాలను అందించేందుకు కృషి చేస్తానని టి. యూ. డబ్ల్యూ. జే (ఐ.జే. యూ ) జిల్లా అధ్యక్షులు యం.డి షఫీ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం యూనియన్ జిల్లా కమిటీ సమావేశం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురాల వాసు దేవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి షఫీ అహ్మద్ ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా లోని అన్ని మండల కేంద్రాల్లోని వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు ఇప్పించేందుకు రాష్ట్ర యూనియన్ నాయకుల ఆదేశాల మేరకు కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా త్వరలో యూనియన్ రాష్ట్ర నాయకులతో పాటు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సీతక్క సహకారంతో సంబందించిన రాష్ట్ర మంత్రుల దృష్టి కి తీసుకెళ్లేందుకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. అదేవిదంగా జిల్లా కమిటీతో కలసి ప్రతి మండలంలో పర్యటించి యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా మండలాల్లోని వర్కింగ్ జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోరకు నిరంతరం శ్రమిస్తానని ఆయన హామీ ఇచ్చారు. యూనియన్ సభ్యులు ఎవరైనా యూనియన్ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే వారి పై చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. రాబోయే నూతన సంవత్సరంలో స్థానిక వర్కింగ్ జర్నలిస్ట్ ల కుటుంబ సభ్యులకు ఉచిత విద్య, వైద్యం అందించేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం షఫీ పలు అంశాలపై యూనియన్ జిల్లా కమిటీ సభ్యులతో చర్చించి యూనియన్ కి వ్యతిరేకంగా వ్యవహరించిన ఇద్దరిని తొలగించడం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బేతి సతీష్ యాదవ్, గంపల శివ, దాడుల నియంత్రణ కమిటీ అధ్యక్షులు జాలిగం శ్రీనివాస్, స్టేట్ ఈ సీ మెంబర్ ఎనగందుల కొమరయ్య, యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు జినకల ప్రభాకర్, శ్రీను, చుంచు రమేష్, చింతల దేవెంధర్, ముంద్రాతి ప్రతాప్, నిమ్మగడ్డ శ్రీను, ధర్మపురి శ్రీను, జనగం దుర్గారావు, నర్సింహరావు, గోల్కొండ రాజులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31వ తేది మంగళవారం నాడు తీగల వంతెన మరియు లోయర్ మానేరు డ్యాం కట్టపైకి వెళ్ళుట నిషేధం...

- కరీంనగర్ పోలీసు కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐ.పి.ఎస్.



**కరీంనగర్, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కమీషనరేటులో డిసెంబర్ 31 నాడు నూతన సంవత్సర కోసం జరుపుకునే వేడుకల సందర్బంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కరీంనగర్ పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. దానిలో భాగంగా రేపు అనగా 31 వ తేదీ మంగళవారం సాయంత్రం 06:00 గంటల నుండి జనవరి 01వ తేదీ బుధవారం ఉదయం 05:00 గంటల వరకు కరీంనగర్ పట్టణ శివారులోని తీగల వంతెన మరియు లోయర్ మానేరు డాం కట్టపైకి వెళ్ళుటకు అనుమతించబోమని, అక్కడ వేడుకల నిర్వహించుట నిషేదించడమైనదని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐ.పి.ఎస్., సోమవారంనాడు ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు ఈ విషయాన్నీ గమనించి ఇతర మార్గాల్లో వెళ్లాలన్నారు. అంతేకాకుండా రోడ్లమీద కూడా ఎటువంటి వేడుకలు నిర్వహించుటకుగాని, డీజే లను వినియోగించడం నిషేదాజ్ఞలు ఉన్నాయన్నారు. బైక్ సైలెన్సర్లను మార్చి శబ్దకాలుష్యం చేస్తూ రోడ్లపై తిరగడం, ట్రిపుల్ రైడింగ్ చేస్తూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తూ, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మద్యం సేవించి వాహనము నడుపుతూ పట్టుబడినా, ఎవరైనా ముందస్తు అనుమతులు లేకుండా జనసముహముగా ఏర్పడి కార్యక్రమాలు నిర్వహించినా, ప్రైవేట్ పార్టీలు నిర్వహించినా లేదా చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలు లేదా ప్రజాశాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చాలా కఠినంగా వ్యవహరించడంతోపాటు నూతన చట్టాలకనుగుణంగా పలుసెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో చట్ట పరిధిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.

# ఎమ్మెస్ ఎఫ్ స్టూడెంట్ ఫెడరేషన్ కమిటీలు..

**చిట్యాల, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెస్ ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో చిట్యాల టేకుమట్ల మండలాల్లో బీసీ విద్యార్థుల కమిటీ ఇంచార్జి నాన వేన అజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ టి. ఎస్సీ .బి సి. బహుజన వర్గాల విద్యార్థుల సమస్యల కోసం బహుజన మహనీయులు కోరుకున్న రాజ్యాధికారం ఆశయాలు సాధించే దిశగా బీసీ విద్యార్థులు మాదిగ విద్యార్థులతో కలిసి పోరాటంలో ముందుకు నడవాలని ఎన్నికైన బీసీ విద్యార్థి నాయకులతో అంబాల అనిల్ కుమార్ మాట్లాడారు ఈ సమావేశంలో మందకృష్ణ మాదిగ ఆశయాలు సాధించే దిశగా ముందుకు నడుస్తామని మాదిగ విద్యార్థులు బీసీ విద్యార్థులు మంద కృష్ణ మాదిగ నినాదాలు చేశారు.ఎమ్మెస్ప మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యక్షులు ఆరేపల్లి వెంకటేష్ మరియు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు బీసీ విద్యార్థి నాయకులు పాల్గొనడం జరిగింది విద్యార్థులు సన్నీ అజెయి గురుకుంట్ల శ్రీశాంత్ ఉడుత జస్వంత్ జంగాపల్లి వెంకటేష్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు



# నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలకు పలు సూచనలు

- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్



**మహబూబాద్ జిల్లా, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్షేత్రస్థాయిలో డ్రక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది.నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవుమద్యం సేవించి వాహనాలు నడిపిన, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలుఅర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ మరియు సెక్షన్ 144 సి.ఆర్.పి.సి. అమలులో ఉన్నందున బహిరంగ ప్రదేశాలలో ఐదుగురు అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుమ్మిగూడటం నిషేధం.ఆరుబయట ప్రదేశాలలో డి.జె.లు మరియు ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదు.మద్యం సేవించి రోడ్లపై వాహనములు నడుపరాదు, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును.గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు చేయరాదు.డిసెంబర్ 31వ తేదీన రాత్రి వేళ కేకలు వేస్తూ వాహనాలపై తిరగ రాదు.హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు.డిసెంబర్ 31వ తేదీన రాత్రి మండల పరిధిలోని అన్ని ప్రాంతాలలో గస్తీ ముమ్మరంగా ఉంటుంది.ప్రత్యేక హెచ్చరిక:- మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసేసి అధిక శబ్దాలతో హోరెత్తించడటం, బాణాసంచా పేల్చడం వంటి వాటి వలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్ధులకు, చిన్న పిల్లలకు, రోగులకు, ఇబ్బంది కలుగుతుంది. కావున ఇలాంటి వాటికి పాల్పడితే తగిన చర్యలు తీసుకొనబడును.అధిక మత్తు వల్ల విచక్షణ కోల్పోయి దుర్మార్గపు పనులు చేసే అవకాశం ఉంది. అలాగే ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా. ఈవ్ టీజింగ్ కు పాల్పడినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడును. తల్లిదండ్రులు ఈవిషయాలను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినదిగా హెచ్చరించారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి...

- వామపక్షాల డిమాండ్...





**గోదావరిఖని,డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం రోజున గోదావరిఖనిలో వామపక్షాల దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగాభారత రాజ్యాంగ నిర్మాత నిమ్న కులాల ఆశాజ్యోతి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ పేదల బతుకులు మారడానికి హక్కులు కల్పించడానికి అనేక ప్రజాస్వామ్య విలువలను ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా భారత దేశ రాజ్యాంగాన్ని నిర్మించి భారత ప్రజలకి దిక్సూచిలా తన స్వరంతో పేదలకు అండగా ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానిస్తూ దేవుడికి మొక్కిన పుణ్యముంటది అంబేద్కర్ కి మొక్కటం వల్ల ప్రయోజనం లేదని అనుచిత వ్యాఖ్యానాలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలోసోమవారం రోజున దేశవ్యాప్త పిలుపులో భాగంగా గోదావరిఖని మున్సిపల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వై.యాకయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తో కల రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా నాయకులు ఐ క్రిష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం జిల్లా కార్యదర్శి కే విశ్వనాథ్ పాల్గొని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ మీద వ్యతిరేకతతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తున్నది దాని కుట్రలో భాగంగానే బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానపరిచే విధంగా కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడాడు. ఒక్క క్షణం కూడా కేంద్ర మంత్రి పదవిలో ఉండే అర్హత అమిత్ షా కి లేదు. తక్షణమే బిజెపి ప్రభుత్వం కేంద్ర మంత్రిపై చర్యలు తీసుకొని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వామపక్షాల నేతలు వేల్పుల కుమారస్వామి, మహేశ్వరి, ఈదునూరి నరేష్, తూళ్ళ శంకర్, ఎల్ భీమయ్య, ఏ. మహేశ్వరి, ఇనుగాల రాజేశ్వర్, ఈ.రాజేందర్, దామక లచ్చన్న, బిక్షపతి, నర్సయ్య,శివ,సతీష్,రాజయ్య,సమీర్, శ్రీనివాస్,దీప,సుజాత, మహేశ్వరి,వాణి, అంజలి,కలువల రాయమల్లు, ప్రసాద్, గుండేటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా, జాగ్రత్తగా జరుపుకోవాలి

- హసన్‌పర్తి సీఐ చేరాలు



**హసన్‌పర్తి, డిసెంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందుమూలంగా హసన్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు కొత్త సంవత్సరపు వేళా పాటించవలసిన సూచనలు.పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది.మద్యము సేవించి మరియు అతివేగంగా అజాగ్రత్తగా రోడ్లపై వాహనాలు నడపరాదు.బహిరంగ ప్రదేశాలలో అనుమతులు లేకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపరాదు.రహదారులపై వీధులలో అనుమతులు లేకుండా ఎలాంటి ఈవెంట్స్ నిర్వహించరాదు. అనుమతులు లేకుండా బహిరంగ ప్రదేశాలలో డి జె లు మరియు ఎలాంటి సౌండ్ సిస్టంలను వాడరాదు.మోటార్ సైకిల్స్ రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ మీద కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది.ఎలాంటి చిన్న గొడవలకు దిగిన కఠినంగా యాక్షన్ తీసుకొనడం జరుగుతుంది.ఎక్కడ కూడా రాత్రుళ్ళు గుమి గూడి బహిరంగ ప్రదేశాల్లో తాగడం నిషేధం.ప్రజల రక్షణ కోసం ప్రతి జంక్షన్ లోనూ రహదారులపై పోలీసు నిఘా బందోబస్తు ఉంటుందనీ సీ ఐ చేరాలు తెలిపారు.

# అరుణ ఫర్టిలైజర్ నూతన సంవత్సర-2025 క్యాలెండర్ ఆవిష్కరణ




**పరకాల, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ ఎరువుల దుకాణం అరుణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను అరుణ ఫర్టిలైజర్ షాప్ యజమాని గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరకాల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరకాల నియోజకవర్గ ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియపరుస్తూ ఈ కొత్త ఆంగ్ల సంవత్సరంలో రైతులకు పంటలు బాగా పండి సుఖసంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవనం సాగించాలని తెలిపారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సత్యనారాయణ



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ మద్దూర్ సంఘ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కరీంనగర్ పట్టణానికి చెందిన సత్యనారాయణను నియమించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాలో సత్య నారాయణ 26 సంవత్సరాలుగా ప్రముఖ పత్రికలో ఎడిటర్ గా సేవలు అందించడంతో కార్యవర్గంలో చోటు కల్పించినట్లు తెలిపారు.

# మద్యం సేవించి వాహానం నడిపితే కఠిన చర్యలు: ఎస్ఐ శ్రావణ్ కుమార్

**చిట్యాల డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** మద్యం సేవించి వాహనం నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు నూతన సంవత్సరాన్ని ప్రతి ఒక్కరు సంబరంగా జరుపుకోవాలని డిసెంబర్ 31వ రోజున నూతన సంవత్సరం వేడుకలు జరుపుకునే వారు చట్టాన్ని అతిక్రమిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై శ్రావణ్ కుమార్ హెచ్చరించారు వేడుకల పేరుతో ప్రైవేటు ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయడంతో పాటు రోడ్డుపై హంగామా సృష్టించే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామన్నారుఒక్కసారి రౌడీ షీటర్లుగా కేసు నమోదు అయితే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అన్నారు రాత్రి 8 గంటల నుండి తెల్లవారుజాము వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ మండలంలోని నిర్వహించడం జరుగుతుందని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు



# పోలీసు వారు ప్రజలతో సన్నిహితంగా మెలగాలి

**● ఖాజీపేట డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పుప్పాల తిరుమల్**

**హసన్‌పర్తి, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** వార్షిక తనిఖీల్లో భాగంగా హసన్పర్తి పోలీస్ స్టేషన్‌ను ఖాజీపేట డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఏసిపి కి పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. ముందుగా ఏసిపి స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల ట్రిపుల్ సి పిర్యాదులపై తీసుకుంటున్న చర్యలు, అలాగే కోర్ట్ లో పెండింగ్ లో వున్న



కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను స్టేషన్ ఇన్స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలు రకాల రికార్డులను పరిశీంచారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఖాజీపేట డివిజన్ మాట్లాడుతూ శాంతి భద్రత నియంత్రణ కై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత మనందరి బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది



మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గట్టుగానే పోలీసులు నిజాయితీ తో పనిచేయాలని తెలిపారు. చివరగా ఏసిపి చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో, ఇన్స్ స్పెక్టర్ వి. చేరాలు, ఎస్సైలు రవి, సిద్దయ్య తోపాటు సిబ్బంది పాల్గొన్నారు

# భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి యుండాలి

**● డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్**

**● ప్రభుత్వ పథకాలను దళితులు సద్వినియోగం చేసుకోండి: తహసిల్దార్ చల్ల ప్రసాద్**

**హసన్‌పర్తి, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన ఈ కుల వ్యవస్థలో రాజ్యాంగం దళితులను, గిరిజనులను ఇతర కులాలతో సమానంగా జీవింప జేసిందని, ప్రతి నెల నిర్వహించే పౌర హక్కుల దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించి, కులాల మధ్య అసమానతలను తొలగించే విధంగా కులాల కతీతంగా భారత రాజ్యాంగం పట్ల అవగాహన పెంపోందించుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తు దారుడికి ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి ఆంక్షలు లేకుండా మంజూరి చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ



సభ్యులు చుంచు రాజేందర్ కోరారు. సోమవారం మడిపల్లి గ్రామంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ) ఫజీల్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చల్లప్రసాద్ మాట్లాడుతూ దళితులు తమ సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కారానికి మార్గం చూపుతామన్నారు. గ్రామంలో బాల కార్మికులు, వెట్టి చాకిరి ఉందా? అని, దళిత వాడలలో కరెంటు, మంచినీటి, డ్రైనేజి సమస్య ఉన్నదా ? అదే విధంగా జోగిని, భానమతి గురించి సమావేశంలో అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాల కొసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పథకాలను అందిస్తామని అన్నారు. దళిత వాడలో మంచి నీటి సమస్య, ప్రమాద కర ఇనుప కరెంట్ పోల్ సమస్యపై కరెంట్ అధికారులతో మరియు మండల యంపివో కి ఫోన్ లో సమస్యను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో భూమి సమస్యలు సాదాబైనామా సమస్యలు మా దృష్టికి తీసుకువచ్చిన వాటిని క్షేత్ర స్థాయిలో పరిక్షించి పరిష్కార మార్గం చూపుతామన్నారు. దళితులను ఇతర కులాల వారు సమానంగా చూడాలని కుల వివక్షత చూపుతే చట్ట రీత్యా నేరమన్నారు. మనషులందరూ సమానమేనని ఆ దిశగా అందరూ అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలోఆర్ ఐ ఫజిల్ , గ్రామ మాజీ సర్పంచులు కాందారి బాగ్యలక్ష్మి కృష్ణ మూర్తి, చిర్ర సుమలత విజయ్ కుమార్, దళిత వాధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల రవిందర్, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, ఉప సర్పంచ్ బుర్ర రంజీత్, వార్డ్ సభ్యులు చిట్యాల బాలరాజు, బాల చందర్, రాజు, కిరణ్, పరుశరాములు, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ పంచాయితి సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మా భూములకు యజమాన హక్కులు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి

**హసన్‌పర్తి, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత మూడున్నర దశాబ్దాల క్రితం ఆగస్టు 21, 1985 వ సంవత్సరంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భీమారం గ్రామంలోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన సుమారు 82 కుటుంబాలకు కత్తి గట్టు ప్రాంతంలోని సర్వే నంబర్స్ 340, 354, 340/66, లో గల 70 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిని అర్హులైన వారి అందరికీ ఒక్కొక్క కుటుంబానికి 15 గుంటల చొప్పున ఇవ్వడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పట్టా పాస్ పుస్తకాలు మరియు శాశ్వత యాజమాన్య పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ భూమి యొక్క పహానిల లో వీరి పేర్లు కలిగి ఉన్నారు. ఇట్టి భూమిపై అప్పటినుండి ఈ కుటుంబాల వారు యాజమాన్య హక్కులను కలిగి వర్షాకాలం పంటలు పండించుకున్నాము. ఈ భూమిలో నుండి కొందరు ఆడపడుచులకు పసుపు కుంకుమల కింద భూమి రాసి ఇవ్వడం జరిగింది. 2014లో తెలంగాణ నూతన రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ధరణి పోర్టల్లో తెలంగాణ పాస్ బుక్ కోసం మండలంలో పలుమార్లు దరఖాస్తు కూడా పెట్టుకున్నాం. ఈ ప్రాంతం గుండా ఓ ఆర్ ఆర్ రోడ్డు మంజూరు అవ్వడం తో అప్పటి పాలక వర్గాల పాలకులు ఈ ప్రాంతంపై ఈ భూములను ఆక్రమించుకోవాలని 2017 లో ఈ ప్రాంతంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వస్తుందని బూటకపు వార్తలు ప్రచారం చేసి అప్పటి ఎమ్మార్వో ఉమారాణి ద్వారా 12/01/2017 వ రోజున ఈ భూమి యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. దీనిపై మేమంతా స్పందిస్తూ అప్పటి నుండి మండల తహశీల్దార్లను కలిసి మాకు న్యాయం చేయాలని అభ్యర్థిస్తూ పలుమార్లు విన్నవించుకోవడం జరిగింది. ఈ భూమిలో నుండి ఓ ఆర్ ఆర్ వెళ్లడం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు భూమి కోల్పోయిన వారికి నష్టపరిహారం కూడా ఇవ్వడం జరిగింది. ఈ భూములను నమ్ముకొని ఉన్న మా దళిత కుటుంబాలకు దయ తలచి ఆ భూములకు సంబంధించిన తెలంగాణ పాస్ బుక్కులు, యాజమాన్య హక్కులు మాకు కల్పించాల్సిందిగా మా శాసనసభ్యులను ప్రాదేయపడడం జరిగినది. కానీ మాకు న్యాయం జరగడం లేదు కావున మా పేర్లు భూ మాత లో పొందుపర్చి మాకు న్యాయం చేయాలని కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలోభూ పోరాట సమితి, బీమారం గ్రామం అధ్యక్షులు సంగాల కోటేశ్వర్, సెక్రేటరి పరమేశ్, కోశాదికారి పాల్, ఉపాధ్యక్షులు యాదగిరి, జాయింట్ సెక్రటరి కిషన్, జాయింట్ ట్రేజరర్ క్రాంతి కుమార్, కార్యవర్గ సబ్యులు యూద, జయ ప్రకాష్, రమేష్, బుజ్జమ్మ, శుశీల, నిర్మల, రాజేష్, మణిరాజు, గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర కార్యదర్శి గన్నెబోయిన వెంకటాద్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మొగిలి చర్ల వీరస్వామి, సమ్మయ్య మార్క వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# మద్యంసేవించి అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవు: దుగ్గొండి సీఐ సాయి రమణ

**నర్సంపేట, డిసెంబర్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాలు నర్సంపేట ఏసిపి. వి కిరణ్ కుమార్, సిఐ సాయిరమణ సారధ్యంలో 2025 నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేది రాత్రి నిర్వహించుకొను వేడుకలను ప్రజల భద్రతను దృష్టిలో వుంచుకొని ఆంక్షలు తప్పనిసరి చేయటమైనది. కావున ప్రజలు ఈ విషయాన్నీ గుర్తించి పోలీసులకు సహకరిస్తూ,పోలీసు విధించే కఠిన చర్యల నుంచి దూరంగా వుండాలని నర్సంపేట ఏసిపి వి. కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు సిఐ సాయిరమణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దుగ్గొండి పోలీస్ సర్కిల్ పరిధిలోని, దుగ్గొండి,నల్లబెల్లి ఖానాపూర్ మండలాలప్రజలకు సూచనలు,అర్దరాత్రి రోడ్డుమీద వేడుకలకు అనుమతులు లేవు.రాత్రి 11 గంటల తరువాత వాహనములు నడుపు వ్యక్తి అతి వేగంగా,అజాగ్రత్తగా వాహనము నడపరాదు. వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ నడపరాదు.మద్యం సేవించి వాహనములు నడపరాదు. ప్రధాన రహదారులు అయిన దుగ్గొండి,నల్లబెల్లి,ఖానాపురం మండల పరిధిలో హైవే365 ఎన్‌హెచ్ , లక్నెపెల్లి టు గిర్నిబాయి గిర్నిబాయి టు నల్లబెల్లి రోడ్డు, గ్రామాలలో సిసి రోడ్లపై పూర్తిగా ట్రాఫిక్ ఆంక్షలు విధించబడును. రోడ్డుల పైన వేడుకలు అనుమతించబడదు. గుంపులు గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు చేయరాదు. డిసెంబర్ 31వ తేది రాత్రివేళ కేకలు వేస్తూ వాహనలపై తిరగరాదు. హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు. డిసెంబర్ 31వ తేది రాత్రివేళ మండలంలో గస్తీ ముమ్మరంగా వుంటుంది. **ప్రత్యేక హెచ్చరిక...** మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. మద్యం సేవించి వాహనములు నడిపిన వారిపై చర్యలు తీసుకోన బడును. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసివేసి అధిక శబ్దాలతో హొరెత్తి%శీ%చడం, అతి వేగంతో రోడ్ల పై తిరగటం,



వాహనములు నడుపుతూ విన్యాసాలు ప్రదర్శించడం, బాణాసంచా పేల్చడం వంటి వాటివలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్దులకు, చిన్న పిల్లలకు, రోగులకు ఇబ్బంది కలుగుతుంది,కావున ఇలాంటి వాటికీ పాల్పడితే తగిన చర్యలు తీసుకోనబడును. పై సూచనలను పాటించి నూతన సంవత్సర వేడుకలు ఆహ్లాదకర వాతావరణం లో జాగ్రత్తగా రోడ్డు ప్రమాదములకు లోను కాకుండా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని సీఐ సాయిరమణ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా దుగ్గొండి పోలీస్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు, అధికారులకు ముందుగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు సిఐ సాయిరమణ తెలిపారు.

## జగిత్యాల న్యాయవాది మ్యాన మహేష్ కుమార్‌కి గౌరవ డాక్టరేట్



**జగిత్యాల, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణానికి చెందిన న్యాయవాది, సామాజిక సేవకుడు మ్యాన మహేష్ కుమార్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు, సికింద్రాబాద్, లోని సిటీ కల్చరల్ ఆడిటోరియంలో స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ అకాడమీ, స్ఫూర్తి సకల కళా వేదిక ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి ప్రముఖులచే గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. మ్యాన మహేష్ కుమార్ "ప్రేరణ ఫౌండేషన్ "ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ఇవ్వడం జరిగిందని నిర్వాహకుడు ఆకుల రమేష్ తెలిపారు. హైకోర్టు న్యాయవాదిగా, రాష్ట్ర యువజన సంఘాల సమైక్య అధ్యక్షులుగా, జగిత్యాల జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాల సంఘం అధ్యక్షులుగా ఏబీవీపీ, బిజేవైయమ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బీజేపీ నిర్మల్, మంచిర్యాల జిల్లాల ఇంచార్జి గా పనిచేసి సామాజిక సేవతో పాటు పలు సంఘాలకు బాధ్యులుగా వ్యవహరిస్తున్నందుకు గాను గౌరవ డాక్టరేట్ ను మ్యాన మహేష్ కుమార్ కు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న మ్యాన్ మహేష్ కుమార్ ను న్యాయవాదులు, పట్టణ ప్రముకులు,పలువురు మిత్రులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి: కలెక్టర్



**జగిత్యాల, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం రోడ్ సేఫ్టీ ఆర్అండ్బి, రవాణా, NH 63, అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయనమాట్లాడారు. యాక్సిడెంట్ స్పాట్ లను గుర్తించి. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను, రోడ్డు పక్కన ఉన్న బావులను పూడ్చివేయాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ లత, ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రజావాణికి 32 ఫిర్యాదులు



**జగిత్యాల, డిసెంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 32 ఫిర్యాదులు అందినట్టు కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు. శాఖల వారిగా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అదనపు కలెక్టర్లు బిఎస్ లత గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు, మధు సుధను,జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ హన్మంతరావు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్సీకి వినతి

**జగిత్యాల, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి విజ్ఞప్తి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు తమ వేతనం పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్సీని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మీ సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖ మంత్రికి లేఖ రాస్తానని హామీ ఇచ్చారు.





## నేషనల్ హైవేస్ రీజనల్ ఆఫీసర్‌ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల ఎమ్మెల్యే నేషనల్ హైవేస్ రీజనల్ ఆఫీసర్ శివశంకర్ ను హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎన్ హెచ్ 63 మధ్యలో జగిత్యాల జిల్లా కావడంతో భారీగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని వారి దృష్టికి తీసుకెళ్ళారు. ఆ హైవే లో జగిత్యాల పట్టణం నుంచి అనంతారం గ్రామం వరకు రోడ్డును ఫోర్వే గా విస్తరింపజేసి, ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే కోరారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా జట్లకు స్పోర్ట్స్ కిట్టు పంపిణీ....

**పెద్దపల్లి,డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహాభూబ్ నగర్ లో నెట్ బాల్, బాక్సింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, పవరలిఫ్టింగ్, హైదరాబాదులో అథ్లెటిక్స్, హనుమకొండలో,ఆర్చరీ ఖమ్మంలో నిర్వహించబడును.రాష్ట్ర స్థాయి పోటీలు,తేదీ 31.12 2024 నుండి 2.01.2025 వరకు నిర్వహించబడును.పెద్దపల్లి జట్లకు స్థానిక పెద్దపల్లి ఎం ఆర్ సి లో క్రీడాకారులకు జడ్పీసీఈఓ నరేందర్, డిఈఓ మాధవి మేడం, బి.సి వెల్ఫేర్ ఆఫీసర్ రంగారెడ్డి సార్ చే టీ షర్ట్స్ ఇస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.పెద్దపల్లి నుండి హనుమకొండ కు హైదరాబాద్ కు ఖమ్మం కు మహబూబ్నగర్ కు బయలుదేరుచున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్జిఫ్ సెక్రటరీ కొమురోజు.శ్రీనివాస్ వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వేల్పుల.సురేందర్ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ నెట్ బాల్ పోటీలకు ఎంపికైనా రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థులు

**రామగిరి,డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):**31 నుండి జనవరి 2వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లా డి.ఎస్.ఏ క్రీడా ప్రాంగణంలో జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థులు వినయ్, అజయ్ మరియు రామ్ చరణ్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతి తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ సయిూద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీం ఖాన్ విద్యార్థులను సన్మానించారు.

## ఆర్జి త్రీ జిఎం ఆఫీస్ ఆవరణలో మాజీ ప్రధాని సంతాప సభ...

**రామగిరి,డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):**సోమవారం ఆర్జి త్రీ జిఎం ఆఫీస్ ఆవరణలో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బెల్లం శ్రీను ఐఎన్టియు సి బ్రాంచ్ సెక్రటరీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతుని స్మరించుకొని సంతాప కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం రామచంద్రారెడ్డి, రామగిరి మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న సెంటనరీకాలనీ టౌన్ ప్రెసిడెంట్ కాటం సత్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసిలు మాజీ సర్పంచులు అన్ని కార్మిక సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.వారి ఫోటోకి పూలతో సత్కరించడం జరిగింది. ఒక్క నిమిషం పాటు మౌనం పాటించడం జరిగింది ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మన దేశానికి చేసిన సేవలు గుర్తించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిఎం ఆఫీస్ సిబ్బంది మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.




# పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**• వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. ఈరోజు వార్షిక తనిఖీ లో భాగంగా జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని సంఘటన స్థలానికి నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్‌ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై






తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5S విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన పెంచాలన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేసే విధంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం ను ఎస్పీ ప్రారంభించారు,పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, DCRB ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు కిరణ్ కుమార్, మన్మధరావు, గీత, మల్లేశం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# “నూతనం నీ జీవితంలో ఇది భాగం కాదు”

**• “..ఆగంగాకు బిడ్డో ..**

**“ సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతి**

**బయ్యారం,గార్ల డిసెంబర్30(పిసిడబ్ల్యూ న్యూస్ గార్ల, బయ్యారం సర్కిల్ ప్రతినిధి):** కొత్త సంవత్సరం వచ్చిందని ఆత్రం ,ఆగం కావద్దని రాష్ట్ర రక్షక బట సర్కులర్ విడుదలైన నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా బయ్యారం ,గార్ల సర్కిల్ రేంజ్ లో సిఐ రవి కుమార్, బయ్యారం ఎస్ఎస్ఓ (ఎస్.ఐ) మండలాల పరిధిలో “తాగి, తూగి ఆగంగాకు బిడ్డో “ అంటూ న్యూ ఇయర్ వెల్కమ్ ని అడ్డం పెట్టుకొని మారకద్రవ్యాలను అమ్ముకుంటాం అని చెప్పకనే చెప్పిన వ్యక్తులపై, వ్యవస్థలపై నిఘా నేత్రాలతో సహా ఫోర్త్ ఎస్టేట్, బై ఎస్టేట్, బైది గవర్నమెంట్ ప్రకారం ఎవరు తప్పించుకోలేరని సిఐ రవికుమార్ సర్కిల్ రేంజ్ లో గార్ల ,బయ్యారం మండల ప్రజలకు జాగ్రత్తలు వహించాలని సూచించారు. సాకు చూపి విచ్చల విడి చేద్దామనుకున్నా మహాశయులారా బి అలర్ట్ సర్కిల్ ప్రజలకు, మండల ప్రజలకు అండగా మేమున్నాం అంటూ జంగ్ సైరన్ మోగించారు మన శ్రేయోభిలాషులు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ..న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలనీ,గంజాయి మరియు డ్రగ్స్ వినియోగం పై ఉక్కు పాదం మోపుతామనీ,కఠిన చర్యలు తప్పవని రక్షక బట సోదరులు హెచ్చరిస్తున్నారు.నేటి రాత్రి నుండి 31 అర్ధరాత్రి వరకు , అనంతర జనవరి 2,3 తేదీల వరకు విస్తృతంగా తనిఖీలు తప్పవని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి మొనగాడైనా కేసులు తప్పవనీ హెచ్చరికలు ఉన్న సందర్భంలో బి ఎలర్ట్ గా ఉండాల్సిన బాధ్యత రెండు మండలాల ప్రజలకు ఉంది. బయ్యారం,గార్ల మండల ప్రజలకు నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని బయ్యారం సీఐ, ఎస్సై కోరారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈ నెల30, 31న, రాత్రి



అలాగే జనవరి 1,2 తేదీలలో బయ్యారం,గార్ల మండలాల పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు తప్పక చేస్తామన్నారు. బ్రీత్ అనలైజర్ లతో తనిఖీలు,మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతో పాటు, మారకద్రవ్యాల వినియోగం కంటబడితే ఉపేక్షించేది లేదని, కేసులు నమోదు చేస్తామన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవన్నారు. **పోలీస్ శాఖ సూచనలు :** 1.బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం. 2. మైనర్లు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది కావున తల్లిదండ్రులు లు మైనర్లకు బైకులు ఇవ్వవద్దు. 3.ఏదైనా ప్రమాదం జరిగితే మీ కుటుంబ సభ్యులకు శోకాన్ని మిగిలిస్తారని, కావున యువత ఎవరూ కూడా ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రవింగ్ చేయకూడదు. వీటితోపాటు అసాంఘిక చర్యలు, దుర్ఘటనలు జరగకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్త వహించాలని, జరగరానిది జరిగే అవకాశం ఇవ్వకూడదని, సర్కిల్ మరియు మండల శాంతిభద్రతలను కాపాడడంలో క్రియాశీల కంగా కుటుంబ సభ్యులు (కుటుంబ యజమానులు (తల్లి,దం డ్రులు) భాగస్వామ్యం అయితే ఎలాంటి విపత్తులు, విద్రోహక చర్యలు రావని అలాంటి సంఘటనలు జరిగితే సగటు కుటుంబం బాధ్యత ఆ కుటుంబం నిర్వహించాల్సి ఉంటుందని సూచన ప్రాయ ంగా వ్యక్తపరిచారు. కాబట్టి బి అలర్ట్ గార్ల, బయ్యారం సర్కిల్ ప్రజలారా.

# బెంగుళూరు స్పేస్ సైన్స్ ఒలింపియాడ్‌లో జగిత్యాల AHPS విద్యార్థుల ప్రతిభ

**జగిత్యాల, డిసెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ కు చెందిన 8 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ స్పేస్ సైన్స్ ఒలింపియాడ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు పొందారు. బెంగళూరు లోని ఇండియన్ Institute of Science ( IISc) లో మూడు రోజుల పాటు జరిగిన ఈ ఒలింపియాడ్ లో ISRO , IIST మరియు IIScలకు చెందిన పలువురు సైంటిస్ట్ లు విద్యార్థుల కోసం పలు workshop లు నిర్వహించారు. పద్మభూషణ్ శ్రీ Dr B N సురేష్ (సైంటిస్ట్ ఏ ఇస్రో) విద్యార్థులను ఉద్దేశించి స్పేస్ టెక్నాలజీ లో ఉండే అవకాశాలు, ఆవిష్కరణల గురించి వివరించారు. అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ నుండి జడల ప్రణవ్, గోగికర్ రిశ్విక్ సాయి, పంబి అన్విశ్రీ , అబ్దుల్ రెహమాన్,ఎల్లాల విహాన్ రెడ్డి,CH .అచ్యుత రాఘవన్, తొడేటి హవిష్మ, అలిమిల్ల ప్రజున్ లు పాల్గొనడం జరిగింది. ప్రతిష్టాత్మకమైన ఈ పోటీలలో తెలంగాణ నుండి ఎంపికైన కొద్దిమందిలో మన జగిత్యాలకు చెందిన విద్యార్థులు పాల్గొనడం గర్వకారణం అని పాఠశాల కరెస్పాండంట్ లు వెల్మ నవీన్ రెడ్డి, వెల్మ జీవన్ రెడ్డి, గడ్డం రాణి రెడ్డి, వెల్మ సమతా లు తెలిపారు. విద్యార్థులను స్పేస్ సైన్స్ వైపు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# నిరుపేదల పేర్లు ఆన్ లైన్‌లో గల్లంతు..

**• సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్....**

**టేకుమట్ల, డిసెంబర్ 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ జిల్లా టేకుమట్ల మండలంలోని గ్రామాలలో ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న నిరుపేదల పేర్లు ఆల్ లైన్ లో చూపెట్టడం లేదు పంచాయతీ కార్యదర్శులు ఇంటింటి సర్వలో భాగంగా కొంతమంది పేర్లు కనబడటం లేదు మళ్లీ ప్రభుత్వం ఎప్పుడు అవకాశం ఇస్తే అప్పుడు వచ్చి సర్వే నిర్వహిస్తామని చెప్తున్నారు అసలైన నిరుపేదల పేర్లు ఆన్ లైన్ లో కనపడకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తా ఉన్నారు మా పేర్లు ఎందుకు కనబడవు మేము కూడా దరఖాస్తు చేసుకున్నాము అని చెప్తున్నారు ఇలాంటి మిస్టిక్ జరగడానికి అధికారులు కారణమని ఆరోపిస్తున్నాం డబుల్ బెడ్ రూములు ఇల్లు లేని నిరుపేదలకు అందే విధంగా సర్వే నిర్వహిస్తుంది ప్రభుత్వం కానీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా అసలైన లబ్ధిదారుల పేర్లు ఆన్ లైన్ లో కనబడకపోవడంతో ఆందోళన చెందుతున్నారు తక్షణమే నిరుపేదల ఇండ్లను సర్వే నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నీ డిమాండ్ చేస్తా ఉన్నాం .ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చే విధంగా అసలైన నిరుపేదలకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తా ఉన్నాను తక్షణమే ఎవరికైతే ఆన్ లైన్ లో పేర్లు లేవు వాళ్ల అందరి పేర్లు ఎక్కించి సర్వే నిర్వహించాలని అన్నారు లేకపోతే వాళ్ళందరినీ సమీకరించి ఆందోళన చేస్తామని చెప్పేసి అన్నారు సంగీ రాజు జీడి రాజు రాజయ్య పాల్గొన్నారు.



